
# కాలానికి ప్రతినిధులు

జె. సుబ్బలక్ష్మి



సీతమ్మకు నవ్వొచ్చింది — తనచుట్టూ పరచుకునివున్న ఆ చిన్న చిన్న మూటలను చూస్తూంటే. ఎంత కాదన్నా ఏడెనిమిది మూటలదాకా తయారయ్యాయి ఇవన్నీ రైలులో పెట్టుకుని పట్టుకెళ్లడం? కాసేపు ఆలోచనలో పడింది.

మంచినీళ్లు తాగడానికి ఇటొచ్చిన రఘునాథంగారు 'ఏమిటే అవి? అన్ని మూటలు కట్టిపెట్టావేమిటి?' అన్నారు.

సీతమ్మ మాట్లాడలేదు. ఒకసారి తలెత్తి భర్తవంక చూసి మళ్ళీ తన పనిలో పడింది.

రఘునాథంగారు పెద్దగా నవ్వారు. ఆ నవ్వుచూసి సీతమ్మకు ఉక్రోషం పుట్టుకొచ్చింది. 'ఏం? ఎందుకలా నవ్వుతారు?' అని అడిగింది.

ఖూజాలోంచి నీళ్లు వంచుకుంటూ అన్నారు రఘునాథంగారు: 'నువ్వు అప్పుడప్పుడు నవ్వొచ్చేవన్నీ చేస్తూంటావులే!... మరీ చాదస్తం గాకపోతే ఏమిటి? అక్కడవన్నీ దొరకవా, ఇక్కడినుంచి మోసుకెళ్లడం?'

'దొరకవని కాదు, దొరుకుతాయి. కాని బజారు వస్తువులు ఇంట్లో చేసినంత బాగా వుంటాయా మీరే చెప్పండి. పోనీ ఇంట్లో కోడలు చేసుకుంటుందేమోనను కోడానికి లేదు. అవన్నీ చేసుకోడానికి దానికి తీరికా ఓపికా రెండూ లేవు...'

'ఆఁ...ఆఁ.. సర్లే పట్టుకెళ్ళు పట్టుకెళ్ళు. కాని రైలుకిహ టైం గంటన్నరే వుంది. ఆ సంగతి గుర్తుంచుకుంటే చాలు.'

సీతమ్మ చేతులు వేగం పుంజుకున్నాయి. గబగబా అన్నీ సర్దిపెడుతూ అంది: 'ఆఁ...నాదేంతసేపు లెండి సర్దుకోడం ఏదో వాళ్ళ కిష్టం గదా అని ఇవన్నీ పట్టుకెళుతున్నాను గాని, రెండు చీరలు ఓ సంచీలో పడేసుకుంటే అయిపోతుంది, నేను తయారయినట్లే.'

నోటితో అయితే తొందరగా అన గలిగింది గాని, రైలువేళయినా ఆవిడ ఇంకా ఏదో సర్దుతూనే వుంది. వంటింట్లో ఏవి ఎట్లా వుండాలో, రోజూ ఎవరెవరికి ఏమేమి చెయ్యాలో అన్నీ ఏకరువు పెడుతూనే వుంది. జాగ్రత్తలు చెబుతూనే వుంది పిల్లలకి.

'ఆఁ..... ఇహ బయల్దేరగమ్మా టైమయింది రిక్షా తీసుకొస్తా' అంటూ తల్లిని తొందరపెట్టాడు చిన్నకొడుకు శీను.

'నేను తయారుగానే వున్నా. నువ్వెళ్లి రిక్షా తీసుకురా!'

శీను అటు వెళ్లగానే ఇటు కూతురికి మళ్లీ హెచ్చరికలు చెయ్యసాగింది సీతమ్మ: "ఇదిగో వంటింట్లో వున్న జాడీల్లోని పచ్చళ్లే వాడుకోండి తెల్సిందా? దేవుడి గదిలో వున్న జాడీలు తాకబోకండి. అవి మడి పచ్చళ్లు. రోజూ బద్ధకించకుండా పాలమీగడ తీసి ఆ పెరుగుచిప్పలో వడెయ్యా వుండు రెండు మూడురోజులకోసారి చిలికితె ఇంత వెన్నపూస వస్తుంది.. అంతలో

'రిక్షా వచ్చింది సామాన్లేవి?' అంటూ హడావిడిగా లోపలికొచ్చాడు శీను.

'పెద్ద సామాన్లేం లేవులే. ఆ చిన్న ట్రంకుపెట్టి; రెండు సంచులు అంతె...' అంటూ దేవుడిగదిలోకి వెళ్లి దండం పెట్టుకుని పంచపాళీలోని కుంకం తీసి బొట్టు పెట్టుకుంది సీతమ్మ.

అంతలో దేవుడి గది గుమ్మంలోకొచ్చిన రఘునాథంగారు 'ఎన్నాళ్లుంటావ్ అక్కడ?' అని అడిగారు. ద్వారబంధం పట్టుకుని తనవేపే చూస్తూ నిల్చున్న భర్తకేసి క్షణం సేపు రెప్పవాల్చకుండా చూసింది సీతమ్మ ఆయన కళ్లల్లో ఇదివరకటి చురుకు, నిబ్బరం లేవు. ఏమిటో అలసిపోయినట్టుగా బరువుగా వున్నాయి. తల్లిని వదలి వుండలేని పిల్లాడిలా తనవేపు బెంగగా చూస్తున్న ఆయన్ని చూస్తుంటె 'పోని ప్రయాణం మానుకుందామా?' అనిపించిందా క్షణం సీతమ్మకు. కాని మళ్లీ తనమీద తనకే చిరాకేసింది 'ఈ బలహీనతవల్లేగా తనెక్కడికీ పోకపోవడం? ఏమైనా సరే వెళ్లి తీరాలి. అయినా తను ఎన్నాళ్లు పోతోంది గనక? మహా అంటె పది పదిహేనురోజులు. అంతవరకూ తను లేకుండా వుండరేమిటి?' అనుకుని మనసు గట్టిచేసుకుని బయటికి వచ్చింది.

'స్టేషన్‌వరకూ రానా?' రఘునాథం గారు సీతమ్మ వెనకాలే వస్తూ అడిగారు. ఆయన గొంతు ఎప్పటిలా గంభీరంగా కాకుండా ఏమిటోలా వినిపించింది సీతమ్మకు.

'అక్కర్లేదులెండి, శీను వస్తున్నాడుగా, రైలెక్కించి వస్తాడు.' రిక్షా ఎక్కుతూ అంది సీతమ్మ...భర్తవేపు చూస్తే తన కళ్లల్లో నీళ్లు తిరగడం అతను చూస్తా మోడే అని భయం:

పిల్లలందరికీ వెళ్లొస్తానని చెబుతూండగానే రిక్షా కదలి వేగం పుంజుకుంది.

రైల్లో చోటు బాగానే దొరికింది. అంతేకాదు, మంచి తోడూ దొరికింది. హైదరాబాద్ చేరుకునేవరకూ సుఖంగానే ప్రయాణం చేసింది సీతమ్మ. కాని రైల్లో రాత్రి నిద్ర మాత్రం పట్టలేదు. ఆమె మనసంతా హైదరాబాదులోని కొడుకు సంసారాన్ని ఊహించుకోవడంలోనే వుండిపోయింది

తనిప్పుడు వెళ్ళక వెళ్ళక మొట్టమొదటిసారిగా పెద్దకొడుకు శేఖరం ఇంటికి వెళుతోంది శేఖరానికి పెళ్లయి ఏడెనిమిదేళ్లయినా అతని కాపురాన్ని చూసి సంతోషించే భాగ్యం మాత్రం ఇప్పుడే కలుగబోతోంది. రెండేళ్లకో మూడేళ్లకో అతనే భార్యా పిల్లలను తీసుకుని తన దగ్గరకు రావడమేగాని తను మాత్రం వెళ్లడం ఇదే మొదటిసారి ఎప్పుడూ ఏదో ఒక బాదరబందీ తనకు ఇల్లూ, సంసారం, భర్త, పిల్లలూ, చుట్టాలూ, పక్కాలూ వీటితోటే సరిపోతుంది తనకు. ఈసారి ఎలాగో కాస్త తెరిపి చేసుకుని ఇల్లు కదలగలిగింది. అదీ వాడు మరీ మరీ వ్రాశాడు గనక 'ఎప్పుడూ మేం రావడమేగాని అమ్మను ఒక్కసారైనా పంపరు ఎలాగైనా వీలు చూసుకుని నాలుగు రోజులపాటు పంపించండి!' అని.

కుసుమ కాస్త పెద్దదయి, ఇల్లు చూసుకునే పాటి ఈడొచ్చింది కాబట్టి తనిప్పుడైనా వెళ్ళగలుగుతోంది...

శేఖరం తనను చూసి ఎంత మురిసిపోతాడో! రాధా పిల్లలూ ఎంత సంబరపడిపోతారో! పాపం! ఇద్దరూ ఉద్యోగాలకెళ్లిపోతారు. ఆదరాబాదరాగా ఏదో ఇంత తినిపోవడమేగాని నోటికి రుచిగా ఏదైనా చేసుకుని తినడానికైనా తీరుబడుండదు. తనక్కడున్న నాలుగురోజులూ వాళ్లకు కావలిసినవన్నీ చేసిపెట్టాలి పిల్లలు 'నాయనమ్మా, నాయనమ్మా' అంటూ ఒక్కక్షణం కూడా తనను వదలిపెట్టరేమో బహుశా!...

సీతమ్మ ఆలోచనలిలా సాగుతూండగానే రైలు హైదరాబాదు చేరుకుంది. స్టేషన్‌లో రైలాగగానే ఆమెకళ్లు కొడుకు కోసం ఆత్రంగా వెతకసాగాయి.

ప్లాట్‌ఫారం మీద అటూ ఇటూ తిరుగుతూ తల్లికోసం గాలిస్తున్న శేఖరాన్ని చూడగానే సీతమ్మ మొహం విప్పారింది. శేఖరంకూడా తల్లిని చూసి గబగబా పెట్టె దగ్గరికి వచ్చాడు.

కూలీని పిలిచి సామాన్లు దింపమంటున్న కొడుకును వారిస్తూ 'కూలీ ఎందుకులే, పెద్దసామాను లేమున్నాయని...? రెండు సంచులు ఒక చిన్నపెట్టె అంతేగా?' అంది సీతమ్మ. కాని శేఖరం ఇవేవీ వినిపించుకోలేదు. సామాన్లు పట్టుకు నడుస్తున్న కూలీ వెనకాలే స్టేషన్ బయటికి నడిచాడు.

వెనకనుంచి శేఖరాన్ని చూస్తూ నడుస్తున్న సీతమ్మ 'క్రిందటిసారి చూసినప్పటికన్న ఇప్పుడు చిక్కాడు' అనుకుంది మనసులో. ఆమాట పైకే అనేదిగాని అతనంత దూరంలో వున్నాడుగా?

స్టేషన్‌బయటికి రాగానే ఒక టాక్సీని కేకేశాడు శేఖరం. సామాన్లన్నీ టాక్సీలో పెట్టించి తల్లికోసం ఎదురుచూస్తూ నిలబడ్డాడు.

తల్లివచ్చి టాక్సీలో కూర్చోగానే తను డ్రైవర్‌పక్కన కూర్చుని పోనిమ్మన్నాడు.

సీతమ్మకు రైలు దిగినప్పటినుంచీ ఒకటే ఆశ్చర్యం. 'కొడుకు ఇంతగా ఎలా మారిపోయాడా?' అని 'ఎప్పుడూ హుషారుగా కబుర్లు చెబుతూ అందర్నీ నవ్విస్తూ సందడిగా తిరిగే శేఖరమేనా వీడు? ఇంత ముభావంగా వుండడం ఎప్పుడు నేర్చుకున్నాడు?' అనుకుంది.

'తను అంతదూరం నుంచి వచ్చింది కదా 'ఇంట్లో అందరూ కులాసా' అని ఒక్క ముక్క అడగడేం అనుకుంది.

శేఖరం టాక్సీ అద్దాల్లోంచి ముందుకే చూస్తూ కూచున్నాడు గాని వెనక్కి తిరిగి తల్లితో ఒక ముక్కకూడా మాట్లాడలేదు.

ఇహ మౌనంగా వుండలేకపోయింది సీతమ్మ. 'రాధా పిల్లలూ కులాసాయేనా నాయనా?' అని తనే ముందుగా అడిగింది.

'ఆఁ...అంతా కులాసేనమ్మా...' అని మళ్లీ మౌనం వహించాడు శేఖరం.

తనంతట తానుగా పలకరిస్తేనన్నా

# కాలానికి ప్రతినిధులు

తనతో మాట్లాడుతాడనీ, రాధా, పిల్లలూ తనకోసం ఎంతో ఆదుర్దాగా ఎదురు చూస్తున్నారని చెబుతాడనీ ఇన్నేళ్ళుగా పిలుస్తూంటె ఇప్పటికైనా రాగలిగావని సంతోషం వెలిబుచ్చుతాడనీ ఎంతగానో ఆశించిన సీతమ్మకు ఆ ముక్తసరి జవాబుతో ఆశాభంగం కలిగింది.

ఆ తరువాత నోరు మెదపకుండా టాక్సీ లోంచి బయటి రోడ్డుకేసి చూస్తూ కూచుంది. ఇంతవరకూ చిన్న చిన్న ఊళ్ళే తప్ప పెద్ద పట్టణాలెప్పుడూ చూడలేదు సీతమ్మ. అంత పెద్ద పట్టణంలోని పెద్ద పెద్ద రోడ్లనీ, ఎడతెరపి లేకుండా ప్రవాహంలా సాగిపోతున్న జనసందోహాన్నీ, వాహనాలనూ చూస్తూంటె ఆమెకు మతిపోయి నట్టనిపించింది. ఏ కాస్త సందు దొరికినా ఛ్రుున దూరిపోయే ఆటోరిక్షాలను చూసి ఎక్కడ టాక్సీకి గుద్దుకుంటుందోనని పించిందావిడకి. బయటికి చూడడం మానేసి కొడుకు వేపు తదేకంగా చూస్తూ కూచుంది.

అలా చూస్తూ కూచున్న ఆమెకి చిన్నప్పటి శేఖరం కనిపించినట్టయింది ..

అప్పుడు శేఖరం ఇలా ముభావంగా ఏమీ పట్టనట్టు వుండేవాడు కాదు. తను కాసేపు ఎక్కడికన్నా వెళ్ళివస్తే చాలు దుంప తెంచేసేవాడు 'ఎక్కడి కెళ్ళావ్? ఎందు కెళ్ళావ్? నన్నెందుక తీసుకెళ్ళలేదు? నాకోసం ఏం తెచ్చావ్?' అని ప్రశ్నల వర్షం కురిపించేవాడు. చదువుకుంటూ చదువుకుంటూ మధ్యలోనే లేచొచ్చి తినడానికేమైనా పెట్టమని సేధించేవాడు. ఇహ ఏమీ పెట్టకపోతే ఇహ వాడి అల్లరి చెప్పనలవి కాదు బాగుచేసి పెట్టుకున్న బియ్యం పారబోయడమో పప్పులూ ఉప్పులూ కలిపేసి గందరగోళం చేయడమో ఏదో ఒకటి చేసేవాడు తన ఒడి వాడికి దిండు కాళ్ళు తిమ్మిరెక్కాయి లెమ్మన్నా లేచేవాడు కాదు తన ఒళ్ళో తలపెట్టి పడుకుని ఏదో ఒక పుస్తకం చదువుతూ అటూ ఇటూ దొర్లుతూ వుండేవాడు

'అలాంటి శేఖరం ఈనాడు ఇలా మారిపోయాడేమిటి?' అని సీతమ్మ మనసు తెగ బాధపడింది ఒకేచోట కూచునా ఎక్కడో దూరంలో వున్నట్లు ఇద్దరికీ ఏం సంబంధం లేనట్లు కూర్చోవాలంటె సీతమ్మకు చాత కాలేదు

'పిల్లలిద్దరూ అల్లరిచేయకుండా చక్కగా చదువుకుంటున్నారా నాయనా?'

'ఆఁ ..' అంతే!

ఇంక ప్రశ్నలడిగి కూడా ప్రయోజనం లేదనిపించింది సీతమ్మకు 'చిన్నప్పుడు వసపిట్టలా వాగుతూండే శేఖరానికి తల్లితో మాటాడాలని కిప్పుడు మాటలే కరువయ్యాయా!' అనుకుంది తను రావడం అతని కిష్టంలేదేమోనన్న అనుమానం కూడా తలెత్తింది ఆమెలో. కాని అంతలో తనను పంపమని పదే పదే తండ్రికి అతను వ్రాసిన ఉత్తరాల సంగతి గుర్తొచ్చి ఆ అనుమానాన్ని మనసులోంచి నెట్టేసింది సీతమ్మ

మరో అయిదునిముషాలకల్లా టాక్సీ గబుక్కున ఆగింది. ఒక పెద్ద బిల్డింగు అది క్రిందంతా వరసగా దుకాణాలు. సీతమ్మ టాక్సీలోంచి తొంగి చూసింది. రెండంతస్తుల మేడది. 'పైన ఇళ్ళున్నాయి కాబోలు!' అనుకుంది

టాక్సీ తలుపు తెరిచాడు శేఖరం. సీతమ్మ దిగింది. 'ఇదే కాబోలు తమ ఇల్లు! తమ ఇల్లా? అవును మరి, తన కొడుకు ఇల్లు తనది మాత్రం కాదూ?'

శేఖరం వెనకాలే నడచి మెట్లెక్క సాగింది సీతమ్మ. ఎడంచేతిని నడుంమీద ఆనించుకుని, కుడిచేత్తో రేలింగ్ పట్టుకుని నెమ్మదిగా ఒక్కొక్క మెట్లే ఎక్కుతోంది. శేఖరం చకచకా మెట్లెక్కేసి చివరిమెట్టు దగ్గరాగి వెనక్కి చూశాడు తల్లి ఇంకా సగం మెట్లు కూడా ఎక్కలేదు


'ఆయాసంగా వుందా?' అని అడిగాడు.

'ఆయాసంగా వుండదూ మరి? తనెన్నడైనా మేడమెట్లెక్కిందా అసలు? అదీ ఈ వయసులో?' అనుకుంటూ 'అవున్రా .. అలవాటు లేదుకదూ, అందుకని కాస్త ఆయాసంగానే వుంది' అంది.

చటుక్కున ఆమెకొక సంగతి గుర్తొచ్చింది. శేఖరం చదువు పూర్తి చేసుకుని ఊరికి వచ్చాడప్పుడు. ఇంకా ఉద్యోగం రాక పోవడంతో ఇంట్లో ఖాళీగానే వుండేవాడు.

తనొకరోజు నూతిలోంచి నీళ్ళు తోడుకు వస్తూ దొడ్లో కాలుజారి పడిపోయింది. తనగది కిటికీలోంచి చూసిన శేఖరం పరుగెత్తుకు వచ్చి తనను లేవదీశాడు. అతనెంత ఆసరా ఇచ్చి తనను లేవదీసినా ఒక్క అడుగుకూడా వేయలేకపోయింది తను. తనకంత దెబ్బ తగిలినందు కెంతో బాధపడిపోయిన శేఖరం 'పోని ఎత్తుకుని తీసుకెళమంటావమ్మా' అన్నాడు అంత బాధలోనూ అతని మాటలకు నవ్వొచ్చింది. తనకు సిగ్గుకూడా వేసింది.

'ఛ! పోరా చిలిపిమాటలూ నువ్వూను'



అంది తను.

'ఏం? తప్పేముంది? చిన్నప్పుడు నువ్వు మమ్మల్ని ఎత్తుకుని మోయనే?' అని ఎదురుప్రశ్న వేశాడు శేఖరం.

అలాంటి శేఖరం ఇప్పుడు తనింతగా రొప్పుతూంటే 'ఏమ్మా ఆయాసంగా వుందా. ఎక్కలేవా?' అంటూ వచ్చి కాస్త చెయ్యిపట్టుకున్నైనా ఎక్కించడేం?' అను కుంది.

ఎలాగో అవస్థపడి పైకొచ్చేసింది సీతమ్మ. కొడుకు వెనకాలేవానంగా నడవ సాగింది. చివరివరకూ వెనుదిరిగి చూడ నైనా చూడకుండా వెళ్ళిన శేఖరం మూసి వున్న ఒక తలుపుదగ్గర ఆగాడు.

'అయితే ఇదే ఇల్లు కాబోలు!' అను కుంది సీతమ్మ.

'ఎవర్నీ కేకేయకుండా అలా నిలబడతా డేం?' అని ఆమె అనుకునేంతలో శేఖరం తనచేతిలోని పెట్టె కిందపెట్టేసి కాలింగ్ బెల్ నొక్కాడు. అది లోపలెక్కడో 'టుర్ ర్ ర్ ... టుర్ ర్ ర్' మని చప్పుడు చేయడం వినిపించింది.

వెంటనే తలుపులు తెరుచుకున్నాయి. ఒక అమ్మాయి తలుపుదగ్గర నిలబడి వుంది. చేతిలోని సంచిల నామెకందించి పెట్టెవేపు చూపుతూ 'లోపలిగదిలో పెట్టు ఇవన్నీ' అన్నాడు శేఖరం.

కొడుకు వెంట లోపలి కడుగుపెట్టిన సీతమ్మకు ఒక్కక్షణం అభిమానంతో మనసు ఉప్పొంగి పోయింది. తనకొడుకు తన స్వంత ఆర్జనతో ఏర్పరచుకున్న ఆ ఇంటిని చూస్తూంటే ఆమెకు అమితానందం కలి గింది.

కాసేపు తలుపుదగ్గరే నిలబడి ఆ గది నంతా పరకాయించి చూసింది. గోడలకు చక్కని లేతరంగు, పెద్ద పెద్ద పువ్వులతో గదినిండా పరచిన అందమైన తివాసీ, ద్వారాలకూ, కిటికీలకూ కర్టెన్లూ, సోఫా సెట్టు, టీపాయ్—ఇంకా ఎన్నో అలంకరణ వస్తువులతో ఆగది చూడ ముచ్చటగా వుంది. ఇది తన కొడుకు ఇల్లు అను కుంటూంటే మనస్సు గర్వంతో ఉప్పొంగి పోతోంది.

ఇంతలో నీళ్లసందడి విన్న రాధ తన గదిలోంచి ఇవతలికి వచ్చింది. రాధ చాలా అందంగా వుంటుంది. అసలామెను చూస్తే



ఈ మార్పు
అమృతాంజన్ గ్రైప్ మిక్స్చర్
వల్లనే కదా!
అజీర్ణం, వాయువు, కలతనిద్ర, వాంతులు, విరేచనాలవంటి బాధలు వెంటనే తగ్గిపోతాయి. ఆకలి, జీర్ణశక్తి బాగా ఉంటాయి. పాపాయి ఆరోగ్యం బాగుపడుతుంది.


అమృతాంజన్ లిమిటెడ్



ఓం తత్ సత్!
సుఖ జీవిత సేవ
"సిద్ధ వైద్య మహిమ"
సిద్ధుల సాటిలేని కీర్తికి ఒక తార్కాణము

కే. టి. కృష్ణమూర్తి ఆచారి గారి
'మేల్ మాయిల్ మందు'
(Regd)
దీర్ఘకాల చర్మరోగములకు చక్కని నివారిణి
తెల్లరంగు, ఎర్రరంగు సిడలు, దద్దులు, పొట్టు, గజ్జి (చర్మ సంబంధము) పొడలు గల చోట్లలో తిమురు, సూదితో పొడిచినప్పుడు నొప్పి లేకుండుట, నిప్పుకడి బొబ్బలు గలిగినా తెలియకుండుట, మరినీరు సర్వ అవయవములందు వ్యాపించి, రక్తములో కలిసి నత్తు కలుగజేయుట, (నరముల సంబంధము) చేతి వ్రేళ్ళు ముడుచుకొనుట, బొబ్బలు లేచుట, ముక్కు బంధనములు, పాదము లందు పెల్లుపు పుండ్లు ఏర్పడుట, కాలుచేతులు వ్రేళ్ళు తగ్గుట, ముక్కు పొట్టవడుట, మాటలకు నినుగు పుట్టించు రణములు (అస్థి సంబంధము) వీటికి చక్కని నివారిణి.
I మండలం (40 రోజులు) నూనె, లేహ్యము రు. 12/- తపాలా ఖర్చు రు. 3-00
8 ఔన్సుల శ్రీ పరమాత్మ తైలం రు.6/- తపాలా ఖర్చు రు. 2/-
సిద్ధ డాక్టర్
కే. టి. కృష్ణమూర్తి ఆచారి & సన్సు
5/22, మేల్ మాయిల్ P.O., (N.A. Dt.)

ఇద్దరు పిల్లల తల్లని ఎవరూ అనుకోరు చాలా నాజూకుగా గులాబీ పువ్వులా వుంటుంది.

తన దిష్టే తగులుతుందేమోనన్నట్టు కోడలుమీది నుంచి చటుక్కున చూపు మరల్చుకుంది సీతమ్మ.

గదిలోంచి వచ్చి తల్లి వెనకాల నక్కిన పిల్లలమీద పడిందామె దృష్టి. నాయనమ్మను గుర్తుపట్టినట్టు వాళ్ల కళ్లు చెబుతున్నాయిగాని, దగ్గరకు రావడానికి మాత్రం ఏదో సంకోచం అడ్డొస్తోంది వాళ్లకు.

సీతమ్మకు ఇహ తన మనసులోని మమతను ఆపుకోవడం సాధ్యంకాలేదు.

చటుక్కున వంగి బాబు చెయ్యి పట్టుకుని దగ్గరకు లాక్కుంది. మొహంనిండా ముద్దులు నింపేసింది. వాడికిది నచ్చలేదు కాబోలు ఆమె చెయ్యి విడిపించుకోడానికోసం పెనుగులాడుతున్నాడు.

తమ్ముడి అవస్థ చూసి చప్పట్లు కొడుతూ నవ్వసాగింది పాప. అది చూసి మరింత సిగ్గుపడిపోయాడు బాబు.

'రండి...అప్పచ్చులు పెడతా...' అని ఇద్దరినీ దగ్గరకు పిల్చింది సీతమ్మ.

# కాలానికి ప్రతినిధులు

కాని అంతలోనే రాధ అడ్డొచ్చి 'ఆc... ఇహ పదండి స్నానంచేసి అన్నం తిందురుగాని, మళ్లీ స్కూల్‌కి లేటైపోతుంది.' అని పిల్లలను తొందర పెట్టింది.

భార్య మాటలను శేఖరం విన్నాడులా వుంది, బట్టలు మార్చుకుంటూన్నవాడల్లా అలాగే వచ్చి 'ఇప్పుడా అప్పచ్చుల గొడవేం పెట్టుకోకమ్మా సాయంకాలం పిల్లలు బడి నుంచి వచ్చాక చూసుకోవచ్చు' అన్నాడు

పిల్లలు తల్లి వెనకాలే లోపలి కెళ్లిపోయారు. సీతమ్మకేం చెయ్యాలో తోచలేదు పిల్లలు వెళ్లినవేపు అలా దిగ్భ్రమతో చూస్తూ నిల్చుండిపోయింది.

అది గమనించిన శేఖరం 'అమ్మా, ఇహ నువ్వుకూడా తొందరగా స్నానం చేసేయమ్మా. వంట అయిపోయింది. మళ్లీ మాకు ఆఫీసులకు లస్యమయిపోతుంది.' అన్నాడు. మళ్లీ ఆమె మాట్లాడేలోగానే 'నీ పెట్టె ఆ గదిలో వుంది' అని వేలితో చూపించాడు.

సీతమ్మ యాంత్రికంగా కదలి ఆ గదివైపు అడుగులేసింది.

* * *

కాలం కదలనట్టే అనిపిస్తోంది సీతమ్మకారోజు. పిల్లలిద్దరూ బడికెళ్లిపోయారు. కొడుకూ—కోడలూ ఆఫీసులకెళ్లిపోయారు. పనిపిల్ల వెనక వరండాలో పడుకుని హాయిగా నిద్రపోతోంది సీతమ్మకు మాత్రం ఏం తోచడంలేదు. పడుకుంటె నిద్ర రాలేదు పోని ఏదైనా పనిచేద్దామంటె పనేమీ కనపడలేదు ఇంట్లో నలుగురు మనుషులతో చేతినిండా పనితో సందడిగా తిరిగిన ప్రాణమేమో ఈ ఒంటరితనాన్నీ, నిశ్శబ్దాన్నీ భరించలేక పోయింది సీతమ్మ. లేచివచ్చి బాల్కనీలో నిలబడింది రోడ్డుమీద తిరుగుతూన్న రకరకాల మనుషుల్నీ రకరకాల వాహనాలనీ చూస్తూ కాలం గడపసాగింది.

సూర్యుడు మెల్లిమెల్లిగా కిందికి జారుతున్నాడు. సాయంకాలం అయినకొద్దీ రోడ్డుమీద రద్దీ ఎక్కువయింది. స్కూళ్లు వదిలారు లాగుంది బస్సుల్లో రిక్షాల్లో, కాలినడకన ఇళ్లకు వెళుతూన్న పిల్లలు కనిపిస్తున్నారు.

కాసేపటికల్లా ఇంట్లోని కాలింగ్‌బెల్ మోగడంతో సీతమ్మ హుషారుగావచ్చి తలుపు తీసింది. రాము, ఉష బడినుంచి తిరిగి వచ్చారు.

అంతసేపూ నిశ్శబ్దం తాండవిస్తున్న ఆ ఇంట్లో పిల్లలు రాగనే సందడి మొదలయింది. సీతమ్మ ఎంతో ఆపేక్షగా వాళ్లను పలకరించింది. తనకు తోచిన ప్రశ్నలన్నీ అడిగింది: 'బడి వదిలారా?' 'బడి దూరమా, దగ్గరా?' 'మేష్టర్లు మంచి వాళ్లేనా?' 'ఏన్నోక్లాస్ చదువుతున్నారు?'—ఇలా ఎన్నో ప్రశ్నలు వేసింది. స్కూల్‌డ్రెస్ విప్పి మామూలు బట్టలు వేసుకుంటూ అన్నిటికీ ముక్తసరిగా జవాబిచ్చి ఊరుకున్నారు పిల్లలు.

ఇంతలో పనిపిల్ల లేచి వాళ్లు విప్పి పెట్టిన స్కూలు బట్టలు మడత పెట్టి, వాళ్లనిద్దర్నీ లోపలికి తీసుకెళ్లి, స్టీల్ డబ్బాలో మూతపెట్టిన టిఫిన్ వాళ్లిద్దరికీ పెట్టింది. వాళ్లు తినడం పూర్తిచేయగానే వాళ్ల ఆటవస్తువులన్నీ తీసుకుని పార్కుకు వెళదాం రమ్మంది. పిల్లలు ధానంటూారన్నీ, నాయనమ్మతో కబుర్లు

## ఆంధ్రవిజయం

అలుగుటయె ఎరుంగని ఆంధ్రులు అలిగిన నాడు
సాగరమ్ము లన్నియు ఏకము గాక పోవునే
ఈ మంత్రులు పదివేవురయిన వచ్చి నిలతురే!
నా పలుకులు విని విశ్వసింపుము, ఇందిరమ్మా!!!

జెండాపై జై ఆంధ్రము
ముందు ఆంధ్ర ప్రజా నీకమున్ గార్చి
సుబ్బారెడ్డి స్యందన మెక్కి
నారి సారించు చున్, సారథ్య మొసంగ,
విశ్వనాథుండు, లచ్చన్న ప్రజా వాహినిన్ నడువ

ఒక్కడు, ఒక్కడున్ నీ మొర ఆలకింపడు
ఇందిరా! సంధి సొసగన్
విభజనను విశ్వసింపుము
ఆపలేరిక హరిహరాదులైన
ఆంధ్రుల ప్రత్యేక రాష్ట్ర స్థాపనన్,

(తిరుపతి వెంకట కవులకు కృతజ్ఞతాంజలితో)

—కశింకోట ప్రభాకరదేవ్.

చెబుతూ ఇంట్లో వుంటామని మారాం చేస్తారనీ, తాయిలం పెట్టమని తనను వేధిస్తారని అనుకున్న సీతమ్మ ఊహలన్నీ తారుమారయ్యాయి. పిల్లలు రాననలేదు సరికదా నాయనమ్మ పిలుస్తున్నా విని పించుకోకుండా పనిపిల్లవెంట వెళ్లిపోయారు. కాసేపు సందడిగావున్న ఇల్లు మళ్లీ భయంకర నిశ్శబ్దాన్ని పులుముకుంది.

మళ్లీ ఒంటరిగా మిగిలిపోయిన సీతమ్మ నిరాశగా నిట్టూర్చింది. ఆ ఇంట్లో అలా ఒంటరిగా వుండడం ఆమెకు కష్టమని పించింది. కాని ఏం చేస్తుంది? ఎక్కడి కన్నా వెళదామన్నా కొత్త ఊరు. కొత్త మనుషులు అందుకని మళ్లీ వీధిలోకి చూస్తూ బాల్కనీలో నుంచుంది.

దీపాలు పెట్టేవేళకు శేఖరం రాధ ఇద్దరూ వచ్చారు ఆఫీసుల నుంచి. కాని వాళ్లతోబాటు ఇంకా ఇద్దరూ ముగ్గురు బయటివాళ్లు రావడంతో ఆమె అక్కడే నిలబడి పోయింది. డ్రాయింగ్ రూంలోంచి ఒకటే కబుర్లూ, నవ్వులూ వినిపిస్తున్నాయి

# కాలానికి ప్రతినిధులు

వాళ్ల మధ్యలోకి తను వెళ్లలేక పోయింది. కాసేపటికి కోడలు వంటింటిలోకి వెళ్లడం చూసి తనూ గబగబా అటువేపు నడిచింది.

'ఏమన్నా చెయ్యాలా చెప్పమ్మా నే చేస్తా!' అని కొంగు దోపుకుని పనికి సిద్ధమయింది సీతమ్మ.

కాని రాధ ఒక్క ముక్కలో టక్కున జవాబు చెప్పేసింది: 'వద్దులెండి...' అని.

గోడ కానుకుని నిలబడి కోడలువేపే చూస్తోంది సీతమ్మ. రాధ ఫిల్టర్లో సిద్ధంగా వుంచిన డికాక్షను తీసి కాఫీ కలిపింది. నాలుగు ప్లేట్లల్లో బిస్కెట్లు సర్ది, అన్నేట్లూ కాఫీ కప్పులూ ట్రేలో పెట్టుకుని డ్రాయింగ్ రూంలోకి వెళ్లిపోయింది. వెళుతూ వెళుతూ వెనక్కు తిరిగి 'గిన్నెలో కాఫీవుంది తీసుకోండి' అని చెప్పి వెళ్లిపోయింది.

సీతమ్మ కేమిటోలా అనిపించింది. 'తన నింత పరాయిదానిలా చూస్తున్నారేమిటి వీళ్లు?' అనుకుంది కాని అంతలో 'వాళ్లు చదువుకుని ఉద్యోగాలు చేసుకుంటున్న వాళ్లు. తనేమో పల్లెటూరిమొద్దు. తను వాళ్లమధ్యలో ఎలా ఇమడగలదు' అని సరి పెట్టుకుంది.

వచ్చినవాళ్లు అరగంటసేపు కూచుని వెళ్లిపోయారు. ఇహ బయటి వాళ్లెవరూ అక్కడ లేరని నిర్ధారణ చేసుకుని మెల్లిగా డ్రాయింగ్ రూంలోకి అడుగు పెట్టింది సీతమ్మ. శేఖరం పేపరు చదువుకుంటూ కూచుని వున్నాడు. రాధ లోపల బట్టలు మార్చుకుంటుందేమో! కాసేపు గుమ్మం దగ్గరే ఆగిపోయిన సీతమ్మ ఒకసారి గొంతు సవరించుకుని తను వచ్చినట్టు కొడుక్కు తెలియచేసింది. శేఖరం ఒసారి పేపర్లోంచి తలెత్తిచూసి మళ్లీ పేపరులో తలదూర్చేశాడు. సీతమ్మ అతని దగ్గరగా వెళ్ళింది. తల్లిని అంత దగ్గరలో చూచి శేఖరం ఇబ్బందిగా కదిలాడు. సోఫాలో ఒక పక్కగా జరిగి కూర్చుని మళ్లీ పేపరు చదువుకో సాగాడు. అదిచూసి సీతమ్మ కాస్త దూరంగా జరిగింది. కొడుకుపక్కన కూచుని అతని తలను ఆప్యాయంగా నిమిరాలనుకున్న తన పిచ్చితనానికి తానే నవ్వుకుంది. 'అతనేం చిన్నపిల్లాడా ఏమిటి? ఇద్దరు బిడ్డల తండ్రి. తల్లినుంచి దూరంగా వుండడం సహజమే!' అనుకుని కాస్త దూరంలోవున్న కుర్చీలో కూర్చుంది.

ఎదురుగా మనిషి వుండీ, మౌనంగా కూచోవడం ఆమెకు ఏమిటోలా అనిపించింది.

'రోజూ ఇలా ఆలస్యంగానే వస్తావా ఆఫీసునుంచి?' అని అడిగింది.

'ఊం...' అన్నాడు శేఖరం అంతకన్న ఎక్కువ మాట్లాడడం తనకిష్టం లేనట్టు.

అంతలో రాధ వచ్చింది అక్కడికి. శేఖరం పక్కన ఆమె కూర్చోగానే శేఖరం పేపరు టీపాయ్‌మీద పడేశాడు.

'ఇతన్నేనా మీరు చెప్పింది? నాకేం నచ్చలేదు బాబూ. ఆ కమలకీ ఇతనికీ ఈడూజోడూ ఏం బాగుండదు' అంది రాధ.

అంతలో రాధ చూపులు అత్తగారి కాళ్ల వేపు మరిలాయి. కాళ్లు లాగుతున్నాయని కాళ్లను పైకి ముడుచుకుని కూచుంది సీతమ్మ. రాధ చూపులు తీక్షణంగా వుండ



డం గమనించిన శేఖరం 'అమ్మా సోఫాల మీదా, కుర్చీలమీదా అలా కాళ్లు పైకి పెట్టుకుని కూచోకూడదు అవి పాడవుతాయి' అన్నాడు.

సీతమ్మ చటుక్కున కాళ్లు కిందికి వదిలేసింది. చిన్నపిల్లలను మందలించినట్టు అతను తనను మందలిస్తుంటె మనస్సు చివుక్కుమంది సీతమ్మకు. 'కాళ్లు లాగుతున్నాయని అలా కూచుందిగాని తనకు ఆ మాత్రం తెలీదూ!' అనుకుంది

ఆ తరువాత రాధా, శేఖరం ఇద్దరూ దేన్నో విషయాల గురించి మాట్లాడుకున్నారు. వాళ్లమాటల్లో ఇంటివిషయాలు గాని లేక తనకు తెలిసిన వ్యక్తులగురించి గాని ఏవీ లేకపోవడంతో సీతమ్మ మౌనంగా కూచోక తప్పలేదు. మధ్య మధ్యన ఆవలిస్తూ, ఆలోచిస్తూ వాళ్ల మాటల్ని వింటూ కూచుంది.

వంటావిడ రావడంతో రాధ లేచివెళ్లి ఆవిడకు చెప్పవలసినవి చెప్పి మళ్లీ వచ్చి కూచుంది.

'అమ్మా, మేం కాస్త అలా తిరిగొస్తామమ్మా' అన్నాడు శేఖరం.

వెంటనే ఇద్దరూ చెప్పులు తొడుక్కుని వెళ్లిపోయారు.

'నేనుకూడా వస్తానర్రా పొద్దుట్నుంచి ఇంట్లో వుండీ వుండీ విసుగ్గా వుంది' అన్నమాట నాలిక చివరవరకూ వచ్చేసింది గాని, పైకనే ధైర్యంలేక ఊరుకుంది. అసలు శేఖరమే తనను రమ్మని పిలివాలి తను రానన్నా బలవంతంచేసి తీసికెళ్లి పట్నంలో నాలుగూ చూపించాలి. అలాకాక తనకుతానై వాళ్ల వెంటబడి వెళితే ఏం బాగుంటుంది?' అనుకుంది సీతమ్మ.

అరగంటలో వంటయిందనిపించి వంటావిడ వెళ్లిపోయింది! మళ్లీ సీతమ్మ ఒక్కర్తే మిగిలిపోయింది ఇంట్లో.

ఏం తోచక తను తెచ్చిన మూటలన్నీ విప్పి, మళ్లీ కడుతూ కూచుంది. అంత దూరం నుంచి ఎంతో ప్రేమతో తెచ్చిన ఆ వస్తువులు అలా పడివుండడం చూస్తుంటె ఆమెకు చాలా బాధ కలిగింది. ఇంట్లో కడుగుపెడుతూనే 'ఏం తెచ్చావ్ నాయనమ్మా?' అని పిల్లలు తనను పట్టి నిలేస్తారనీ, తను తెచ్చిన వస్తువులు చూసి కోడలు ఎంతో సంతోషిస్తుందనీ ఏమేమో ఊహించుకుని వచ్చిన సీతమ్మకు ఇక్కడ కొడుకూ — కోడలి ప్రవర్తనచూసి ఎంతో బాధ కలిగింది.

ఆమె ఇంకా అలా కూచునుండగానే వచ్చేశారు రాధా — శేఖరం. శేఖరం తల్లి దగ్గరికొచ్చి నిలబడి 'ఏమిటమ్మా ఇవన్నీ?' అని అడిగాడు మొహం చిట్లించి,


అతని మొహంవేపు చూడని సీతమ్మ సంబరంగా అంది:

'అప్పడాలు, వడియాలు, పిల్లలకు మిఠాయి వుండలు నీకిష్టమైన కంది పొడి...'

రాధ భర్తవంక చూస్తూ 'కందిపొడి ఇష్టమా మీకు? ఛీ నోటికతుక్కుంటూ అసహ్యంగా ఏం బాగుంటుందని...' అంది.

శేఖరం ఏం జవాబు చెబుతాడోనని ఆత్రంగా ఎదురుచూసిన సీతమ్మ, అతనేమీ అనకపోవడం చూసి 'చిన్నప్పుడు వాడికదంటె ప్రాణం రాధా...' అంది తనే.

అప్పటికి సర్దుకున్న శేఖరం 'చిన్నప్పుడుండే అలవాట్లన్నీ పెద్దయ్యాకుంటాయేమిటి? ఇప్పుడు నాకసలు కందిపొడే



FDSAS-1800 TE

సహించదు ..' అన్నాడు.

రాధ తృప్తిగా చూసిందతనివేపు.

సీతమ్మ ముక్కుమీద వేలేసుకుంది. 'తిండి విషయంలోకూడా పెళ్లాం ఇష్టమే నన్నమాట!' అనుకుంది.

'ఆఁ. సరే అవన్నీ ఆ మూల పడేసి భోజనానికిలే! భోజనం కానిచ్చేద్దాం ముందు' అన్నాడు శేఖరం.

*　　*　　*

అయిదురోజులు అయిదేళ్లుగా తోచాయి సీతమ్మకి. రోజూ ఇదే వరస. అయిదవరోజు శేఖరం ఆఫీసునుంచి వస్తూనే మంచం మీద పడుకున్నాడు. అతని మొహం వాడి నట్టుండడం చూసిన సీతమ్మ మెల్లిగా గదిలోకెళ్లి 'ఒంట్లో బాగాలేదా నాయనా?' అని అడిగింది

'కాస్త తలనొప్పిగవుంది అంతే!' అని కళ్లు మూసుకుని పడుకున్నాడు శేఖరం.

అతని నుదుటిమీద చెయ్యేసి మెల్లిగా నొక్కసాగింది సీతమ్మ. అలా నొక్కు తూంటె అతనికి హాయిగా వున్నట్టు అతని మొహంచూసి గ్రహించిన సీతమ్మ 'అమృతాంజనం రాయనా?' అని అడిగింది.

'వద్దులే! ... అంత అవసరం లేదు' అన్నాడు శేఖరం అంతలో అమృతాంజనం సీసా పట్టుకుని గదిలోకొచ్చిం రాధ మంచం మీద కూచుని అతనికి అమృతాంజనం రాయసాగింది.

'ఇహ తనకక్కడేం పని' అనుకుని బయటికి వచ్చేసింది సీతమ్మ

ఆ రాత్రి ఎంత ప్రయత్నంచేసినా నిద్రే పట్టలేదు సీతమ్మకు. ఇంట్లోవున్న భర్తా, చిన్నపిల్లలూ వూరికే గుర్తుకు రాసాగరు. తనెందుకొచ్చినట్టు ఇక్కడికి? తను రావడం ఇష్టంలేకపోతే అలా ఉత్తరాలెందుకు రాశాడు శేఖరం? ఎంత ఆఫీసరయితే మాత్రం తను కన్నతల్లిగదా? తల్లిని పిలిసించి వీడిలాగేనా చేసేది? ఇహ వెళ్లిపోవాలి. తనింకా ఇక్కడేవుండి కోడలి ఎదుట కొడుకుచేత చులకన చేయించుకో కూడదు. రేపే వెళ్లిపోవాలి' అని నిశ్చయించుకుంది సీతమ్మ మనసు కాస్త తేలిక పడడంతో హాయిగా నిద్రపట్టేసింది.

మర్నాడు పొద్దున లేవగానే కొడుకుతో చెప్పేసింది సీతమ్మ:

'నన్నీవాళ రైలెక్కించెయ్యరా. వచ్చాను అందర్నీ చూశాను, ఇహ వెళ్లిపోతాను.'

'ఏం! ఎందుకమ్మా! విసుగుపుట్టిందా? నిజమేలే! మాదేమో బిజీలైఫ్ సెలవు రోజుల్లోకూడా క్షణంతీరు బాటుండదు. మరి మా ఇంట్లో కొచ్చిన వాళ్లందరికీ విసుగేస్తుంటుంది మరి ఏం చేస్తాం? వెళ్లాలనంటె వెళ్దు. పాపం అక్కడ నాన్నా వాళ్లకూ కూడా ఇబ్బందిగా వుంటుంది కాబోలు నువ్వు లేక పోతే. సాయంకాలం నేను వచ్చేటప్పటికి రెడీగా వుండు రాత్రి రైలెక్కించేస్తా!' అన్నాడు శేఖరం.

ఎంతో ఉబలాటపడి కొడుకింటికి వచ్చిన సీతమ్మ పట్టుమని పదిరోజులు కూడా వుండకుండనే తిరుగుప్రయాణ మయింది.

## కాలానికి ప్రతినిధులు

